# బ్రహ్మముహూర్తం




‘మరిగి ఒరిగిన గంబిలా సలసల్లాడ ధువధువ లాడిపోతున్నాడు సూన్నా జపానోడి బేరంలాగ ఆకలి, తెల్లారి తంది, వాన ఎలిసిన ఎండ. రయణమూర్తి! తగిలేబేరం తన్నెంబరు గోధుపోడకట్టేరా! అమెరికనోడి బేరం కబ్బుకాడ రెండు బిరుకాయలు తాగా ఆడదాని మొగుళ్లాగ, ఉత్తిపుస్నేనికి గాడిదే! గిరి కోడి బేరంలాగ నీరసం — వైతే పదిరోజుల ఒచ్చెం! ఒదురుష్టం! డంబె— గాడీ కూడా ఆడే నాగుతాడు.’

-జి. లక్ష్మీప్రసాద్

పదేళ్ల కుర్రాడు వచ్చి, కుంపటి చార్జీ తీసుకున్నాక, గురువులు, గాడీ తీసుకుని పాత మేడ కెదురుగా పెట్టుకుని అందులోనే కునికిపాట్లు పడుతున్నాడు — నల్లదొరకోసం.

* * *

కుదుపుకి త్రుళ్ళిపడి లేచిన గురువులకి — అక్కడికి తీసుకువచ్చిన బ్రోకరు కుర్రాడు, ఇంకో ఇద్దరు బ్రోకరు గాళ్ళు నల్లదొరని, భుజాలు చంకల్లో పెట్టి సాయం పట్టి ఈడ్చుకొచ్చి గాడీలో పడేసే ప్రయత్నం కళ్ళకి కనిపించి, గాడీలోంచి దిగి వాళ్ళకి చేటు ఇచ్చేడు. చచ్చిన వాణ్ణి కూర్చోబెట్టినట్టు కూర్చోబెట్టి, "అరె గాడీ— ఇక లాగించరా. మీ దొర మందులోంచి మూడ్రోజుల క్కాని మళ్లీ ఒడ్డుకిరాడు" — అనేసి బ్రోకరుగాళ్లు వెళ్లిపోయారు. పెడల్ వి మీద కాలు వేస్తూనే 'సచ్చినోళ్లాగ యీడింత బరువెక్కిపోవాడు!' అని బండి దిగి నీగ్రో దొర ముక్కు దగ్గర చెయ్యి పెట్టిచూశాక— తన గుండెనిండా గాలి పీల్చుకుని, తిరిగి గాడీ తొక్కడం మొదలెట్టేడు. దారిలో తలెత్తి చూసేడు టైమెంతయిందా అని — ఎళ్లీ తనలో తనే — 'టైమేటి— యీడి బేరంతోటే పొద్దు గూకింది— పొద్దొడుస్తుంది' అనికుని, అలిసిపోతూ గాడీ, హార్బరు గేటు దగ్గర ఆపేడు. గురువులు రిక్షాచూసి, మిగత రిక్షా వాళ్లంతా పొగయ్యేరు. గురువులు పడిన పాట్లు విని "అగ్గ"య్యారు. అందులో గురువుల్ని, బేరం తనకొదిలెయ్‌రా అనడిగినోడు — నీగ్రో దొర జేబుల్లో చేతులు పెట్టి తడిమి చూసేడు. వాట్లలో ఎక్కడా, ఏ-వీ డబ్బున్న జాడ కనబడ లేదు. గురువులు గుండె భగ్గున మండి — గుప్పుమని ఆరింది.

"గురువులోరే — నాలుగుతన్నండ్రా ఆడే లేచి కక్కుతాడు—"

"వే పోతే — ఆ డొంటిమీద గుడ్డలిప్పించరా —

అయ్యయినా పదిరూపాయలొత్తాయి" — తలోరకం సలహా లిస్తున్నారు, గురువులుకి, మిగతా రిక్షావాళ్ళు. గురువులు 'ఊఁ' అంటే, ఇచ్చిన సలహాలని, నిజాలు చేసేలా ఉన్నారు.

"ఒద్దొరేయ్ — అణ్ణొగ్గెయ్యండి. నే పడ్డ కట్టానికి — ఆడు నాకు పుట్టేడనుకుంటాను — అణ్ణి మట్టుకు ఏటీ సెయ్‌కండి—" అంటూనే అప్పుడే బయటికి వస్తున్న ఇంకో ఇద్దరు తెల్ల దొరలకి అడ్డం బడ్డాడు. "కమాన్ సర్ — అమెరికన్ — షిప్ సిప్ — యువర్ మాన్ సర్ —" అని వాళ్ళని తన గాడీ దగ్గరికి తీసుకొచ్చేడు. వాళ్ళు రిక్షాలోకి చూసీ చూడగానే "స్వైన్ — నీగ్రో బాస్టర్డ్"— అని ఇంకా ఏమిటో గొణుక్కుంటూనే, నీగ్రో దొరని భుజాలమీద వేసుకుని, హార్బర్ గేటులోంచి లోపలికి తీసుకుపోయారు, నడిపించుకుని.

"గురువులు గాడీ ఒగ్గేసి — శలక్కాయ లమ్ముకుంటా డొరేయ్ — నే పోతే ఆడికి నైసెక్స్ గాడీ ఏటి" అని నవ్వుకుంటున్నారు, అక్కడున్న మిగతా రిక్షా వాళ్ళు.

"యెంవిక లిరిసేసి — డబ్బు లొసూల్చెయ్యక — ఒగ్గెయండ్రాట —" అంటున్నాడు, ఇంకో కండలు తిరిగిన బండ మనిషి.

"జనమెత్తి — అంతేరా నీకు, తెలిసింది — అంతే!" అంటూ గురువులు గాడీ నడిపించుకుంటూ అక్కడినుంచి బయలుదేరేడు, తన గుడిసెకి.

మర్చెంట్ నేవీ క్లబ్ దగ్గిరికి వచ్చేసరికి — అప్పటిలా అలగా గుంటలందరూ జేరి ఏదో గొడవ పడుతున్నారు. అంతలోకే, నీగ్రో దొరతో తిరిగిన నల్ల గుంట పరుగెత్తు కొచ్చి గురువులు రిక్షాకి అడ్డ పడింది. గురువులు రిక్షా ఆపి నిలుచున్నాడు చూస్తూ, మాటలు రాని మూలాన్ని ఆ నల్ల గుంట సైగజేసి చెవుతూంది — చెవులు తమ్మిలు రెండూ తెగిపోయి రక్తం కారిన చారలు మెడ క్రింద వరకూ కనిపించినాయి. వెనక్కి తిరిగి ఒంటిమీదున్న చింకి గౌను పైకి పైకెత్తి చూపిస్తూంది. వీపంతా రక్తం చూపించేతట్లు. గురువులుకి ఏమీ బోధపడలేదు దాని సైగలు, కంటికి కనిపించే కటిక సత్యాలు తప్ప — కొంచెం దూరంలో ఉన్న ఇంకో పెద్ద గుంటని పిలిచి, "నీగ్రో దొర కొన్న గౌనూ, అవీ ఏఁవైనయ్" అనడిగేడు.

"అదే తాతా, మేం సస్తన్నాది. చెవులియ్యేమో దాని బాబునని సెప్పి తెంపేసుకున్నాడో గొల్లిగాడు — అమ్మనని సెప్పి దాని గౌను అమ్మేసుకుందట ఆ ..."

"దానమ్మా బాబూవేటే —" అని, ఫరవాలే దుమకుంటున్నాడు గురువులు.

"అదమ్మా కాదు — ఆడు బాబూ కాదు. ఆళ్లిద్దరికీ ఇదే అమ్మా బాబూని. ఇది అడుక్కు తెచ్చుకున్న డబ్బులు తింటానికి, అమ్మనని బాబునని జెర తీస్త్రను — దాని చెవులు సూడు పాపం — రక్తం — అసలే నోరులేని మూగి ముండ అది — ఆల్లకాడ కెల్లకే అంటే దీని కాల్లే గతి — గుంట ముండకి దిక్కెవరు" అంటూందా పిల్ల. వయసులో పది పన్నెండేళ్ళుంటాయి.

నీగ్రోదొర కళ్లలో కనిపించిన మెరుపు, గురువులు గుండెల్లో జేరి కదిలించింది.

"రాయే గుంటా — నేనూ గెంజి కాసుకోలేక సత్తన్నాను" అని నల్ల గుంటని రిక్షాలో కూర్చో పెట్టుకుని బయలుదేరేడు — 'నల్ల దొర కూతురు — నా మనవరాలు' అనుకుంటూ.

ముగుస్తున్న జీవితం — మొదలవ్వని జీవితం ముడిపడి, ముందుకు సాగింది గురువులు గాడీ. ★

ముగ్ధ

చిత్రం — జయశ్రీ (సికింద్రాబాద్-3)

